ప్రభాత సమాచారం
https: epaper.prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ బుధవారం | 5 ఫిబ్రవరి 2025 | ■ 10 పేజీలు

## పనుల్లో పురోగతి సాధించాలి

■ 'స్థానిక' ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి అధికారులతో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షా సమావేశం

■ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల కోసం సూచిక బోర్డుల ఏర్పాటు





# బడికి.. క్రీడా నిధి

■ ఎట్టకేలకు నిధులు ■ ప్రభుత్వ పాఠశాలలకు విడుదల

■ స్పోర్ట్స్ గ్రాంట్, పదో తరగతి ■ విద్యార్థులకు స్నాక్స్ గ్రాంట్ కూడా..

■ తప్పనున్న బడి నిర్వహణ తిప్పలు.. ■ నిర్మల్ జిల్లాకు రూ.3.32 కోట్లు ■ పాఠశాలల వారీగా జమ

ప్రభుత్వ, పంచాయతీరాజ్, కేజీబీవీ తదితర రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న విద్యాసంస్థల నిర్వహణకు విద్యాశాఖ ఎట్టకేలకు నిధులను మంజూరు చేసింది. ఏటా విడుదలచేసే ఈ కేటాయింపులు ఈసారీ విద్యా సంవత్సరం ముగింపు దశకు విడుదల కావడం గమనార్హం. పాఠశాలల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్న సమయంలో ఈ నిధులను విడుదల చేయడంతో నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలు రోజువారీ ఖర్చుల నిమిత్తం డబ్బులు అవసరం ఉంటుండగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాటిని భరిస్తూ వస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఆదర్శ పాఠశాలతోపాటు కేజీబీవీలు, గిరిజన సంక్షేమ తదితర పాఠశాలలకు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులు విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలోనే గతేడాది జూలై, ఆగస్టు నెలల్లో 50 శాతం నిధులు విడుదల చేయగా, తాజాగా 50 శాతం నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

8లో



## అభయారణ్యంలోని చెక్ పోస్టుల వద్ద వాహనాల నిషేధం ఎత్తివేత

■ కవ్వాల అభయారణ్యం పరిధిలోని వాహనాల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్

■ వాహనాలను అడ్డుకోవద్దని పీసీసీఎఫ్‌కు మంత్రి ఆదేశం

■ అటవీశాఖ మంత్రి కొండ సురేఖకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



## మాటు వేసిన పులి..
# ఆహారం కోసం వేట

■ బెల్లంపల్లి వాసులను వీడని పెద్దపులి భయం

■ రెండు రోజుల నుంచి చిరుత చిరుత పులి జాడ కనుమరుగు..

■ ఇంకా పొంచి ఉన్న పెద్దపులి బెడద

■ తాజాగా కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ శివారు పంట పొలాల్లో పెద్దపులి సంచారం..

3లో

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా పులుల బెడద ఎక్కువైంది. వాస్త వానికి పులులు ఉండేది అరణ్యంలోనే. కానీ అడవులకు దగ్గరగా ఉన్న నివేషాలతోనే పేచి వచ్చి పడింది. కన్నాల అటవీ ప్రాంతంలో పెద్ద పులి, చిరుతపులి సంచారం తెలిసిందే. రెండు రోజుల నుంచి చిరుతపులి జాడ కనుమరుగయింది. చిరుత పులి తిర్యాని అడవుల్లోకి వెళ్లి నట్లు సమాచారం. దీంతో ప్రజలకు ఓకింత ఊ రట లభించింది. కానీ పెద్దపులి బెడద మాత్రం ఇంకా పొంచే ఉంది. కన్నాల అడవి ప్రాం తంలోని పెద్ద బుగ్గ, లక్ష్మి పూర్ సమీపంలోని తోటలు, చేన్లు, చిన్న బుగ్గ ప్రాంతం సమ్మక్క, సారక్కల స్పాట్ వరకు విస్తీర్ణంలోని అటవీ ప్రాంతంలో పెద్దపులి తిరుగుతోంది.



# హరహర మహాదేవ

■ జాతరకు భారీగా హాజరైన భక్తజనం ■ రథాన్ని లాగిన భక్తులు

■ ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

■ బాలేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

10

## అవగాహనతోనే క్యాన్సర్ దూరం..

క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్బంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడమన్నారు.

## పురాతన ఆనవాళ్లు..!

■ ముథోల్‌లో బయటపడ్డ రాష్ట్రకూట శైలి గణపతి, కాలభైరవ విగ్రహాలు

■ తొమ్మిదవ శతాబ్దం నాటివిగా నిపుణుల అంచనా



## అవగాహనతోనే క్యాన్సర్ దూరం
# ముందుగా గుర్తిస్తే నయం చేయడం తేలిక
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)
క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సోన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటామని, దీని ప్రధాన ఉద్దేశ్యం క్యాన్సర్ గురించి అవగాహన పెంచడం, నివారణ చర్యలను ప్రోత్సహించడం, ఈ వ్యాధితో పోరాడుతున్న వారిని ప్రోత్సహించడం అని తెలిపారు. మారుతున్న జీవనశైలి కారణంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి తీవ్ర రూపం దాలుస్తుందన్నారు. ప్రజల నిత్య జీవన విధానంలో ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం మెరుగైన ఆరోగ్య అలవాట్లను పెంపొందించుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందన్నారు. నిరంతర వ్యాయామం, చక్కని ఆరోగ్య అలవాట్లను పాటించడం ద్వారా క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చు అన్నారు. ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని నయం చేసుకోవచ్చు తెలిపారు. క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉన్నాయని సరైన చికిత్స ద్వారా క్యాన్సర్ ను నయం చేసుకోవచ్చన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లు, ఆరోగ్య సంరక్షణ పథకాలు ప్రవేశపెట్టిందని, ప్రజలు వీటిని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలి సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి అందిస్తున్న చికిత్సలకు కలెక్టర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. చికిత్సల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రికి సంబంధించిన ప్రతి రిజిస్టర్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రోగనిర్ధారణ గది, మందుల గది, బయటి రోగులు, లోపలి రోగుల విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో మెరుగైన పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలని, వైద్యులందరూ రోగుల పట్ల సేవా దృక్పథంతో ఉండి చికిత్సలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి, నివారణ, చికిత్సలు తదితర అంశాలపై వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక, వైద్యులు శ్రీనివాస్, తహసీల్దార్ మల్లేష్, ఎంపిడిఓ సురేష్, ఆసుపత్రి సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## విప్పపువ్వు లడ్డూతో ఆరోగ్యం



నార్నూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)
మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా మహిళ సంఘాలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనేది ప్రభుత్వ లక్ష్యమని అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం నార్నూర్ మండలంలోని ఖైర్డాట్వా గ్రామంలో ఏర్పాటు చేసిన గిరిజన మోవ్వ లడ్డు (విప్పపువ్వు) తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు, పిల్లల ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ లడ్డూలు గర్భిణీ స్త్రీలు, పిల్లలు తింటే వారికి మంచి విటమిన్స్ లభిస్తాయన్నారు. ఈ లడ్డూలను పరిసర మండలాల్లో, ఇతర ప్రాంతాలకు, చిన్న చిన్న కిరాణా, స్వీట్ షాప్, సంబంధిత అధికారులు సమన్వయంతో సరాఫరా చేసి మంచి ఆదాయం పొందాలన్నారు. గ్రామంలోని కుమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్డిఓ రవీందర్, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## గల్ఫ్ బాధితుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు



నిర్మల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)
గల్ఫ్ బాధితులకు సహాయాన్ని అందించేందుకై జిల్లాలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం తెలిపారు. గల్ఫ్ బాధితుల కోసం, వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదులు చేసేందుకు జిల్లాలో హెల్ప్ లైన్ నంబర్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న బాధితుల కుటుంబ సభ్యులు 9398421883 నంబరును సంప్రదించడం ద్వారా తమ సమస్యలను, ఫిర్యాదులను తెలుపవచ్చునన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా కార్మిక శాఖ వారి కార్యాలయంలో నేరుగా తమ ఫిర్యాదులను అందజేయవచ్చన్నారు.

# అర్హత గల వారికి పరిహారం అందేలా చర్యలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### గుండెపోటుతో జన్నారం
## అదనపు ఎస్ఐ మృతి
### పది నెలల్లో పదవీ విరమణ

జన్నారం, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)
జన్నారం పోలీస్‌లో స్టేషన్ అదనపు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ తానాజీనాయక్ (60) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు తానాజీ నాయక్ 10 నెలల్లో పదవీ విరమణ చేయనున్నారు. పోలీస్ స్టేషన్‌లోని క్వాటర్‌లో నివాసముంటున్న తానాజీ తెల్లవారుజామున చాతి నొప్పి వస్తుందని హోంగార్డు బ్రహ్మకు ఫోన్ చేసి చెప్పగానే ఎస్ఐ రాజవర్ధన్ సూచనతో బ్రహ్మం, ఎఎస్ఐ బిక్లు మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతుండగా ఒక్కసారిగా గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు ఎస్ఐ గుండేటి రాజవర్ధన్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని ఎందా గ్రామానికి చెందిన రాథోడ్ తానాజీ నాయక్ 1983 సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి, హెడ్ కానిస్టేబుల్, ఎఎస్ఐ, ఆరేళ్ల క్రితం ఎస్ఐగా ప్రమోషన్ పొంది జన్నారంలో అదనపు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. వచ్చే నవంబర్ 30న పదవీ విరమణ చేయనున్నారు. మృతునికి భార్య పుష్పలతతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఉమ్మడి జిల్లా లింగాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు వినాయక్ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. తానాజీ అందరితో నోట్లో నాలుకలాగా మెలుగుతూ ఎంతో ఆప్యాయంగా పలకరించేవాడని స్థానికులు తెలిపారు. తానాజీ హఠాన్మరణంపై లక్సెట్టిపేట సీఐ అల్లం నరేందర్, జన్నారం ఎస్సై గుండేటి రాజవర్ధన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తానాజీ నాయక్ అంత్యక్రియలు ఉట్నూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో మంగళవారం నిర్వహించారు. అంత్యక్రియల్లో పలువురు రాజకీయ నాయకులు, పోలీస్ ఉన్నతాధికారులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన




ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)
పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో మంగళవారం సఖి కేంద్రం, మహిళ సాధికారత విభాగం వారి ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా అతీక్ బేగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సైకో సోషల్ సఖీ కౌన్సిలర్ లావణ్య మహిళల చట్టాల పై అవగాహన కల్పించగా, లీగల్ కౌన్సిలర్ సంఘమిత్ర విద్యార్థులకు సమాజంలో జరిగే సైబర్ నేరాల గురించి తెలియజేసారు. అలాగే కేస్ వర్కర్ నాగమణి స్త్రీలకు సంబంధించిన చట్టాలను హెల్ప్ లైన్ సెంటర్ గురించి వివరించారు. చట్టాలపైన ప్రతి ఒక్కరిమి అవగాహన ఉండాలని ఆమె సూచించారు. సమాజంలో తమకేమైనా ఇబ్బందులు ఎదురైతే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, ఉమెన్స్ ఎంపవర్మెంట్ కో-ఆర్డినేటర్ టి.స్వప్న, రేఖ, పృథ్వి, గోపాల్, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# మాటు వేసి.. ఆహారం కోసం పులి వేట..!

## అటవీ అధికారులను ముప్పుతిప్పలు పెడుతున్న పెద్దపులి - ఆందోళనలో గ్రామస్తులు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా పులుల బెడద ఎక్కువైంది. వాస్తవానికి పులులు ఉండేది అరణ్యంలోనే. కానీ అడవులకు దగ్గరగా ఉన్న నివేషాలతోనే పేచి వచ్చి పడింది. కన్నాల అటవీ ప్రాంతంలో పెద్ద పులి, చిరుతపులి సంచారం తెలిసిందే. రెండు రోజుల నుంచి చిరుతపులి జాడ కనుమరుగయింది. చిరుత పులి తిర్యాని అడవుల్లోకి వెళ్లినట్లు సమాచారం. దీంతో ప్రజలకు ఓకింత ఊరట లభించింది. కానీ పెద్దపులి బెడద మాత్రం ఇంకా పొంచే ఉంది. కన్నాల అడవి ప్రాంతంలోని పెద్ద బుగ్గ, లక్ష్మి పూర్ సమీపంలోని తోటలు, చేన్లు, చిన్న బుగ్గ ప్రాంతం సమ్మక్క, సారక్కల స్పాట్ వరకు విస్తీర్ణంలోనీ అటవీ ప్రాంతంలో పెద్దపులి తిరుగుతోంది.

**ఆహారం కోసం పులి వేట..**
కొమరం భీమ్ అటవీ ప్రాంతం నుంచి కన్నాల అడవుల్లోకి ప్రవేశించిన పెద్దపులి వారం రోజులుగా అటవీశాఖ అధికారులను, ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తుంది. బెల్లంపల్లిలోని కన్నాల అటవీ ప్రాంతంలో మాట వేసి ఉన్న పెద్దపులి ఆహారం కోసం వేటాడుతుంది. ఇటీవలనే లక్ష్మీపూర్ సమీపంలోని పత్తి చేనులో అడవి పందిపై దాడి చేసి ఆకలి తీర్చుకున్న విషయం తెలిసిందే. అటు పిమ్మట కూడా పెద్ద పులి ఇక్కడే తిరుగుతూనే ఉంది. కన్నాల గుట్టలో ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన నీటి కుంటలతో దాహార్తి తీర్చుకుంటుంది. అనుక్షణం ఆహారం కోసం పెద్దపులి వేటాడుతూనే ఉంది. అందుకే కాబోలు ఇక్కడే తిష్ట వేసింది. కన్నాల పెద్ద బుగ్గ, చిన్న బుగ్గ ఫారెస్ట్ పరిధిలోనే నిత్యం పెద్దపులి సంచరిస్తూ ఉంది. అప్పుడప్పుడు అర ణ్యం వీడి బయటకు వచ్చి ప్రధాన బుగ్గ రోడ్డు మార్గంలో కనిపిస్తుంది. ఆకలితో పెద్దపులి అలమటిస్తోందని తెలుస్తుంది. అడవి పందిని చంపిన తర్వాత పెద్దపులి మరే జంతువు మీద దాడి చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఆకలి వేటలో ఉన్న పెద్ద పులి మరింత దూకుడు పెంచనుంది. ఈ నేపథ్యంలో పులి ఎప్పుడు ఎ క్కడికి వస్తుందోననే అనుమానం తలెత్తుతోంది.

**పెద్దపులి వెంటే.. అధికారులు..**
కన్నాల చిన్న బుగ్గ అడవి ప్రాంతంలో కలియ తిరుగుతున్న పెద్దపులి కేకే-2 ఓసి ఓవర్ బర్డేన్ మట్టి గుట్టల ప్రాంతంలోకి చేరుకున్నట్లు తెలుస్తుంది. ఫారెస్ట్ అధికారులు కూడా పులి జాడను పట్టుకుని జల్లెడ పడుతున్నారు. కాసిపేట, సోమగూడెం, వరి పేట, పెద్దనాపల్లి మైదాన ప్రాంతాల్లో కూడా పెద్దపులి తరచుగా కనిపిస్తుంది. మందమర్రి జాతీయ రహదారికి అతి సమీపాన పెద్దపులి వచ్చినట్లు ఫారెస్ట్ అధి కారులు ధ్రువీకరించారు. ప్రధాన రహదారికి దగ్గరగా పెద్దపులి వచ్చి వెళ్లడం ప్రజలను ఒక్క సారిగా ఉలిక్కిపాటుకు గురిచేస్తోంది. సోమ గూడెం, చొప్పరపల్లి పులి సంచరించే ప్రాంతాల దగ్గర ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అటు మందమర్రి ఓపెన్ కాస్ట్, ఇటు కన్నాల అటవీ ప్రాంతం పరిధిలోనే పెద్ద పులి ఆగమాగం తిరుగుతోందని స్పష్టమవు తుంది. అయితే పులి అడుగుజాడలను ఫారెస్ట్ అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారు. పెద్దపులి కదలికలకు అతి కొద్ది దూరంలోనే ఉంటూనే అటవీశాఖ అధికారులు గమ నిస్తూ ఫాలో అవుతున్నారు. ఏదేమైనా పెద్దపులి అటవీ అధికారులను ముప్పు తిప్పలు పెడు తుంది. వ్యవసాయదారులు, రైతులు పొలాలు వైపుకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. పెద్దపులి భయంతో ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. కన్నాల అటవీ వైపు ప్రాంతంలోనే పెద్దపులి ఉన్నట్లు అటవీ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డుల్లో తెలుస్తోంది. కన్నాల ప్రాంతాన్ని పులి విడిచి వెళ్లే వరకు సమీప గ్రామాల ప్రజలుప్రాణాలఅరిచేతుల్లో పెట్టుకుని ఉండాల్సిందే.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



**తలమడుగు, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదనే మాటలు సమంజసం కాదన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# ఘనంగా రథ సప్తమి వేడుకలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో రథ సప్తమి వేడుకలను ఆదిలాబాద్‌లోని సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఇచ్చే వాయినాలు, నోములు రథ సప్తమికి ముగుస్తాయి. మంగళవారం సంఘం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నోములు, వాయి నాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



# బడ్జెట్‌లో ఆదివాసీలకు అన్యాయం



**ఖానాపూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ ఆరోపించారు. ఖానాపూర్లో వారు మంగళవారం మాట్లాడుతూ.. బడ్జెట్‌లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా గతంలో ఇచ్చిన దానికంటే తక్కువగా ఇవ్వడం సరికా దన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధిని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో రాజేశ్వర్, ఆనంద్ రావు ఉన్నారు.

### ఎస్టీయూ ఆధ్వర్యంలో
# మొహియుద్దీన్ జయంతి

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో ఎస్టీయూ వ్యవస్థాపకులు ముఖ్దూం మొహియుద్దీన్ జయంతి వేడుకలను మంగళవారం పట్టణంలోని ఎస్టియు భవన్ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూగ శ్రీనివాస్, జాదవ్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, మహాకవి, ప్రముఖ కార్మిక నాయకుడు, ఉర్దూ కవి, ఉపాధ్యాయ వర్గాన్ని చైతన్య పరుస్తూ స్టేట్ టీచర్స్ యూనియన్ హైదరాబాద్ పేరుతో ఉపాధ్యాయ సంఘం స్థాపించి ఉపాధ్యాయ హక్కులకై పోరాటం చేసిన పోరాట యోధుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీంద్ర, రాష్ట్ర సాంస్కృతిక, క్రీడల కన్వీనర్ నరేందర్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి నూటంకి సత్యనారాయణ, ఆదిలాబాద్ అర్బన్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.




# బెజ్జూర్ ఎంఈఓ సునీతకు డాక్టరేట్

**బెజ్జూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
బెజ్జూరు మండల విద్యాధికారిని చంకోట్ సునీత డాక్టరేట్ అవార్డును పొందిన సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వెల్ ఎడ్యుకేషనల్ అండ్ పీస్ కౌన్సిల్ డాక్టరేట్ అవార్డును డాక్టర్ చంకోట్ సునీతకు ఇటీ వల ఢిల్లీలోప్రధానం చేయడం జరిగినది. దీంతో బెజ్జూర్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ సునీతకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ శుభసంధర్భంగా తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖమర్ మాట్లాడుతూ ఇంతటి ఉన్నత గౌరవాన్ని "ఆకర్షణీయమైన వ్యక్తిత్వం సేవాభావం" రంగంలో డాక్టరేట్ అవార్డు అందుకున్నారు.




ఇది ఒక నిర్దిష్టమైన రంగంలో అసాధారణమైన కృషి, విజయాలు లేదా సమాజంపై ప్రభావాన్ని గుర్తిస్తూ అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పి ఏలేశ్వరం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పూణేష్ శ్యామ్, సంతోష్, రమేష్ బాబు, ఇందిరా, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పీఓఎస్ పరికరాలతో స్త్రీ నిధి రుణాల వసూలు సులభతరం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
పి.ఓ.ఎస్. పరికరాలతో స్త్రీ నిధి పథకం క్రింద రుణాల మంజూరు, వసూలు ప్రక్రియ సులభతరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్, మెప్మా పి.డి. మారుతి ప్రసాద్లతో కలిసి వి.ఓ.ఎ./ఆర్.పి., గ్రామ సంఘాలకు పి.ఓ.ఎస్. పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ.ఎస్. పరికరాల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా స్త్రీ నిధి పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు రుణాల మంజూరుతో పాటు వసూలు ప్రక్రియ సులభంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వి.ఓ.ఎ. / ఆర్.పి., గ్రామ సంఘాల అధ్యక్షురాళ్ళకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 70 శాతం పైన రికవరీ కలిగి ఉండి, ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల రూపాయల వసూలు అయిన 153 గ్రామ సంఘాలను గుర్తించడం జరిగిందని, ఈ గ్రామ సంఘాలలో రికవరీ ఎక్కువ ఉండటంతో పి.ఓ.ఎస్. పరికరం ద్వారా స్త్రీ నిధికి లావాదేవీలు చేయడంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ వెంకట రమణ, టి.ఎం.సి.లు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

■ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లాలో మొత్తం 16809 మంది పట్టభద్ర ఎమ్మెల్సీ ఓటర్లు, 1944 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు, 31 పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఓటు వేసేటప్పుడు పాటించవలసిన నియమాలపై ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, నమూనా ఓటింగ్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నోడల్ అధికారులందరికీ వారు నిర్వహించే విధులను వివరించారు. అధికారులు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, వసతులను ధ్రువీకరించి, అవసరమైన చోట తగు వసతులను కల్పించాలన్నారు. ఓటింగ్ కోసం నమోదు చేసుకున్న ప్రతి ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకు వచ్చే ఓటింగ్ సామాగ్రిని భద్రపరిచేందుకు తగు ప్రదేశాలను గుర్తించాలన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో



అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు వినియోగ విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగేలా విస్తృతంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 27వ తేదీన పోలింగ్, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కామన్ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లను ప్రారంభించినట్లు తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఏఆర్వో, పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అన్ని పార్టీలు తప్పనిసరి పాటించాలన్నారు. త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయబోయే వారి కోసం అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, ఎమ్మెల్సీ ఎన్నికల నోడల్ అధికారులు గోవింద్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, సందీప్, దుర్గాప్రసాద్, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్ రెడ్డి, గాజుల రవి గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, నరేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్



**నార్నూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలోని బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ యూనిట్, ప్రసూతి వార్డులను మంగళవారం కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. రక్త నిల్వ యూనిట్ గదిని, పరికరాలను పరిశీలించారు. అవసరమైన సిబ్బందిని త్వరగా నియమించి రక్త పరీక్షలను ప్రారంభించాలన్నారు. అనంతరం ప్రసూతి వార్డు, స్కానింగ్, మరుగుదొడ్లను పరిశీలించారు. సాధారణ ప్రసవాలపై వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని, రిజిస్టర్‌లో నమోదు చేసిన వివరాలను పరిశీలించారు. ఆస్పత్రిలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, ఎవైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. డీఎంఅండ్‌హెచ్ఓ రాథోడ్ నరేందర్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిని గెలిపించాలి



**టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రంలోని శాసనమండలి ఎన్నికల్లో ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు వై.అశోక్ కుమార్ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకట్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవనంలో టీఎస్.యూటీఎఫ్, టిపిటీఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో మేధావి వర్గమైన ఉపాధ్యాయులు ప్రాతినిధ్యం వహించాల్సిన శాసనమండలిలోకి కార్పొరేట్ వ్యాపారులు, రియల్ ఎస్టేట్ దళారులు ప్రవేశించడం వల్ల విద్యారంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నదన్నారు. కావున ఈ శాసనమండలి ఎన్నికల్లో కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్- నిజామాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న కార్పొరేట్ వ్యాపారులను, రియల్ ఎస్టేట్ దళారులను ఓడించి, ఉద్యమాలతో అనునిత్యం ఉపాధ్యాయులు, విద్యారంగం అభివృద్ధికి పాటుపడే అభ్యుదయ ఆలోచనలు, ఆచరణ కలిగిన సామాన్యుడు అశోక్ కుమార్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమావేశంల టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె కిష్టన్న, ప్రధాన కార్యదర్శి వి అశోక్, జిల్లా కార్యదర్శి గౌస్ మొహియుద్దీన్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.రామేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

# హిందూ బీసీలు.. ముస్లీం బీసీలు ఉంటారా?

**సర్వే చూసి బాధపడ్డాం**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ చూసి సంతోషించాం కానీ సర్వే చూసి బాధపడ్డామన్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లలో తెలంగాణ జనాభా 4 కోట్లుగా ఉంటే 38 లక్షల మందిని తక్కువ చేసి చూపించారని విమర్శించారు. ఈ తతంగమంతా బీసీలను మోసం చేసేందుకే అని చెప్పారు. కులగణనచేసి చేతులు దులుపుకుంటామంటే ఎలా? హిందూ బీసీలు,ముస్లీం బీసీలు ఉంటారా అని ప్రశ్నించారు పాయల్ శంకర్. మాటిచ్చాం.. తొందరపడ్డాం అంటే ఎలాఅన్నారు. ఈ కులగణనతో బీసీలకు న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆరు నెలలు లేటైనా పర్వా లేదు కానీ.. కులగణన పగడ్బందీగా చేయాలన్నారు. జనాభాలో 60 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజకీ య న్యాయం ఎక్కడా అని ప్రశ్నించారు. వెనుబడిన వర్గాలకు గెలవలేని సీట్లు ఇస్తారు. అన్ని రాజకీయ పార్టీలు ఓడిపోయే సీట్లే బీసీలకు ఇస్తాయి. రాహుల్ గాంధీ మాటలకు తెలంగాణ ప్రభుత్వ తీరుకు పొంతన లేదు. బీసీలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో బీసీ బిడ్డలకు అన్యాయం జరుగుతుంది. తెలంగాణ పోరాటంలో ముందుంది బీసీ బిడ్డలే. కులవృత్తులను ఆదుకుంటామని అన్నోళ్లంతా దొంగలే. కులవృత్తులను నమ్ముకున్నాం కాబట్టే ఎదగలేకపోయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**ముథోల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

బాసర సరస్వతి అమ్మవారిని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, విఠల్ రెడ్డిలు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ చదువుల తల్లి బాసర సర్వసతి అమ్మ అని తెలంగాణ రాష్ట్రమే నుంచే కాక సుదూర ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి తమ పిల్లలను మొదటిగా పాఠశాలల్లో చేర్పించే ముందు బాసర సరస్వతీ దేవి సన్నిధిలో అక్షరాభ్యాసం చేయించి పాఠశాలకు పంపిస్తే తమ పిల్లలు చదువులో ఉన్నతంగా ఎదుగుతారనె నమ్మకం అని ఆయన అన్నారు. బాసర సరస్వతీ దేవి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తాం

## అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పిస్తామని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. వాంకిడి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్‌కమార్, ఎంఈవో శివచరణ్‌కుమార్‌లతో కలిసి పాఠశాల ఆవరణలో స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాల లు, సంక్షేమవసతి గృహాల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఇందులో భాగంగా అదనపు తరగతి గదుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఇందాని గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యత, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, రిజిస్టర్లు, తరగతి గదులను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మీనా, కార్యదర్శి శివకుమార్, ఏఈ కిరణ్ తదితరులు ఉన్నారు.



# పచ్చదనం పెంపొందేలా మొక్కలు నాటాలి






**■ వన మహోత్సవంలో లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి**
**■ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు నాటి సంరక్షించాలి : కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశం**

**నిర్మల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

వనమహోత్సవంలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వన మహొత్సవం-2025, కార్యక్రమ కార్యచరణ పై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనం పెంపొందేలా లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లక్ష్యం 69 లక్షల 55వేల 300 మొక్కలు నాటే ప్రణాళికలను రూపొందించడం జరిగిందని తెలిపారు. శాఖల వారీగా వనం హొత్సవ లక్ష్యాల కార్యాచరణలను ప్రణాళికబద్ధంగా అమలు చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, వసతిగృహాలు, దేవాలయాలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, నీటిపారుదల, అటవీ, భూములు వంటి ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీల్లో మొక్కలు నాటేందుకు అనువైన ఖాళీ స్థలాలను గుర్తించాలని సూచించారు. అటవీ, పంచాయతీ, డిఆర్డిఓల ఆధ్వర్యంలో నర్సరీలలో అవసరమైన మొక్కలను పెంచాలని కలెక్టర్ సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని, మొక్కల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ శాఖ అధికారి నాగిని భాను, డిఆర్డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు నాణ్యమైన
# విద్య అందించాలి
### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూనే నాణ్యమైన విద్యాబోధన అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం మాలన్గొందిలో గల గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతిగదులు, రిజిస్టర్లు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు నిష్టాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందించేదిశగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించాలని, పాఠశాల పరిసరాలు పరిశు భ్రంగా ఉంచాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ పథకం ద్వారా జిల్లాలో చేపట్టిన పనులను నాణ్యత ప్రమాణాలతో త్వర గా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనం తరం గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా తడి పొడి చెత్త సేకరణ, వరి మ్రకంపోస్టు తయారీ, నర్సరీల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి ప్రసాద్కు షోకాజు నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో తాగునీరు, మురు గుకాలువలు, మౌలిక వసతులు కల్పించే విధంగా అధికారులు పర్యవే క్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఉన్నారు.



### మూగబోయిన అభినవ
# ఘంటసాల గానం

**చెన్నూరు, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి చెందిన చొక్కం గారి రవీందర్(56) అకాల మరణంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక భజన మండలిలో సభ్యుడిగా ఉంటూ వేములవాడ, ధర్మపురి, కాళేశ్వరం ఆలయాలలో పండగల రోజు అఖండ భజన కార్యక్రమాలను నిర్వహిస్తూ తన గానంతో ఇతర జిల్లాల ప్రజల మన్ననలు పొంది ఎన్నో సన్మానాలు పొందాడని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా ఘంటసాల భక్తి పాటలను ఘంటసాల రాగంతో ఆలపించడంతో ఆయనను అభినవ ఘంటసాలగా పిలుస్తారు.

# ఎస్సీలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం




**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

బీజేపీ ప్రభుత్వం ఎస్సీలను మోసం చేస్తుందని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పార్లమెంటు ద్వారా 341 ఆర్టికల్ ప్రకారం వర్గీకరణ చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఏంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు అనే కార్యక్రమం మాలల గురించి కాకుండా ఎస్సి వర్గీకరణ పై చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు కేవలం మోడీ సర్కులేషన్ అనుసరించినట్లుగా ఉందని ఆరోపించారు. రిజర్వేషన్ వ్యవస్థ వచ్చింది అప్పుడు ఉన్న ఎస్సీ లపై వివక్షత అంటరానితనం పోవాలని అంబేద్కర్ ఎస్సీలను అందరినీ ఒకే విధంగా పొందుపరిచి రిజర్వేషన్లను తీసుకురావడం జరిగిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం ఉన్న బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతాన్ని అమలు చేస్తుందన్నారు. ఆర్థిక వ్యత్యాసాలను పరిగణలోకి ఈ ప్రభుత్వాలు తీసుకొని ఈ విషయం రాజ్యాంగానికి పూర్తి విరుద్ధం కావాలని ఈ ప్రభుత్వం ఎస్సీలను విడదీయటానికి కుట్ర చేస్తుందన్నారు. దీనిని దళిత బహుజన వర్గాలు వ్యతిరే కించాలన్నారు. ప్రభుత్వాలు మాలలపైన వివక్షత చూపుతోందని ఆరోపించారు. ఎస్సి వర్గీకరణ న్యాయబద్ధంగా జరగాలని అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు మేకల మల్లన్న, సింగరి అశోక్, పాశం రాఘవేంద్ర, గడుగు గంగన్న, మేదరి స్వామి, పోశెట్టి, అర్జున్ ప్రభాకర్, బోన్ల భూమన్న, రాములు, పోచన్న, నిమ్మల పోశెట్టి, దౌడీవార్ పోశెట్టి ఉన్నారు.

# రైతు నల్ల చట్టాలు రద్దు చేయాలి

### కార్మిక, రైతు సంఘాల నాయకుల డిమాండ్



**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను, మూడు రైతు నల్ల చట్టాలను వెంటనే రద్దు చేసి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం పార్లమెంట్ లో ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్ర దేవేందర్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా నాలుగు కోడ్లను తీసుకురావడానికి వ్యతిరేకిస్తూ అలాగే మూడు రైతు నల్ల చట్టాలను కూడా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగు కోడ్ లను రైతు మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఇటీవల ప్రవేశ పెట్టిన పార్లమెంట్ బడ్జెట్లో కూడా తెలంగాణ రాష్ట్రంకు ప్రత్యేకంగా ఆదిలాబాద్ జిల్లాకు బడ్జెట్ కేటాయించడంలో బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఆదిలాబాద్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం కోసం మూతపడ్డ సిసిఐ సిమెంట్ ఫ్యాక్టరీని ఓపెన్ చేయడం కోసం ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ ను నిర్మించడం కోసం అదిలాబాద్ జిల్లాలో దేశంలోనే నాణ్యమైన తెల్ల బంగారం ప్రత్తి పంట పండుతది కాబట్టి టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేసి కొత్త ఇండస్ట్రీలను నిర్మించడం కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చప్పట్టానున్నట్లు తెలిపారు. సమావేశంలో రైతు సంఘాల జేఏసీ నాయకులు లోకారి పోశెట్టి, ఏఐకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్కా దేవిదాస్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు కరదారపు అశోక్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సుభాష్, హరీష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ
# నేడు సీఐటీయూ నిరసన



**జన్నారం, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ ఫిబ్రవరి 5న నిరసనలకు సిఐటియు పిలుపునిచ్చిందని నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీఐటీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుంపల రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం జన్నారం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సీఐటీయు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర ఆర్థిక బడ్జెట్లో రాష్ట్రనికి కేటాయించాలిసిన నిధులు, సంక్షేమానికి ఇవ్వాలిసిన నిధులు ఇవ్వకుండా, శ్రమ జీవులను, కార్మికులకు, రైతులకు అందరికి ఉపయోగం లేకుండా కేవలం ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా తెచ్చిన ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్త నిరసనలకు వామపక్ష కార్మిక సంఘాలు, సీఐటీయూ పిలుపునిచ్చిందన్నారు. బుధవారం అన్ని మండలాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ లక్ష్మణ్, రాజన్న, సుధాకర్, మల్లవ్వ పాల్గొన్నారు.

### ఉపకార వేతనాల దరఖాస్తు
# గడువు పొడిగింపు

**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు గడువును మార్చ్ 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థులు ఈ-పాస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అర్హత గల వారు నూతన / రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత కళాశాలల యాజమాన్యాలు అర్హత కలిగిన విద్యార్థులచే నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా పర్యవేక్షించాలని తెలిపారు.

# పనుల్లో పురోగతి సాధించాలి

**'స్థానిక' ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి**
**అధికారులతో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షా సమావేశం**



ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత గల పనులలో, పథకాలలో పురోగతి సాధించాలని.. అందుకు అధికారులు సరైన చర్యలు చేపట్టాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 12 అంశాలపై కలెక్టర్ కూలంకశంగా చర్చించారు. ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్‌తో కలిసి జడ్పీ సీఈఓ, డీపీఓ, డీఆర్ డీఓ, మున్సిపల్ కమిషనర్, డీఈసీడీఓ, డి ఎల్పీఓలు, ఎంపీడీఓ, ఎంపీఓ,ఏ పి ఓ, ఈసి, టిఏ, ఈ డి ఏం లకు సమీక్షా సమావేశంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా అంశాల పై సంబంధిత అధికారులను మండలాల వారీగా ప్రతీ ఒక్కరిని వారి శాఖ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలకు సంబంధించి 468 జీపీలు, 3870 వార్డులకు ఎన్నికల సన్నాహాలు జరుగుతున్నాయని,



ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సోలార్ వాటర్ సరఫరాపై 81 సోలార్ పంపుల్లో 41 సోలార్ పంపులు పనిచేయడం లేదని డీపీఓ తెలపగా వాటి మరమ్మతులు చేయించాలని సూచించారు.



## సోన్‌లో మొబైల్ పుస్తకమేళా

సోన్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా సంచార పుస్తక మేళా మంగళవారం మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలకు చేరింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జనవరి 20 నుంచి చేపట్టిన మొబైల్ విశ్వ పుస్తక మేళా మార్చి 20 వరకు రాష్ట్రంలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని న్యూవెల్మల్ బొప్పారం ఉన్నత పాఠశాలకు చేరుకుందని హెచ్ఎం విద్యాసాగర్ తెలిపారు. పాఠశాల విద్యార్థులందరూ ప్రఖ్యాతిగాంచిన వివిధ రకాల పుస్తకాలను సందర్శించారని తెలిపారు. కొన్ని రకాల పుస్తకాలను విద్యార్థులు కొనుగోలు చేశారన్నారు. కార్యక్రమంలో పుస్తక మేళా నిర్వాహకులు వినోద్, మనోజ్, సాయికిరణ్, గోపి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సరీలపై శ్రద్ధ పెట్టాలి

**కలెక్టర్ దీపక్ కుమార్**

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చాలని జిల్లా పాలన, ప్రత్యేక అధికారి దీపక్ కుమార్ పురఅధికారులకు సూచించారు. మంగళవారం క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ఏరియలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుర పరిధిలో నిర్మిస్తున్న రెండు అమృత్ 2.0 వాటర్ ట్యాంక్ పనులను వేగవంతం పూర్తి చేసి తాగునీటిని ప్రజలకు అందు బాటులో తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరుచాలని పుర కమిషనర్ రాజుకు సూచించారు.

## కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలి



ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) నర్సింగ్ విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. రిమ్స్‌లోని నర్సింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీనియర్స్ మంగళవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా స్నేహభావంతో మెలగాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇందులో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అనిత, సూపరింటెండెంట్ రమాదేవి పాల్గొన్నారు.

## ఎవెన్యూ ప్లాంటేషన్ పనులు ప్రారంభం

బోథ్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. అటవీ శాఖ అధికారుల వివరాల ప్రకారం బోథ్ నుంచి మంలపెల్లి గ్రామం వరకు ప్లాంటేషన్ పనులను దాదాపు 12 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరు వైపులా చెట్లను నాటనున్నారు. మొక్కలకు ఇనుప జాలీలు ఏర్పాటు చేస్తామని అధికా రులు తెలిపారు. ఎస్ఆర్డీ ప్రణయ్, డిప్యూటీ రేంజ్ అధికారి నాగారావు ఉన్నారు.

## సమన్వయంతో విధులు నిర్వర్తించాలి : జిల్లా వైద్యాధికారి సీతారాం

సిర్పూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) ఆశ కార్యకర్తలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్యాధికారి సీతారాం అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తలతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో, 'ఉండాలన్నారు. వైద్యశాఖ అధికారులకు సహకారం అందిస్తూ గర్భిణులకు సేవలందించాలన్నారు. గ్రామాల్లో జరిగే బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను వివరించాలని ఆదేశించారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అశ్రీన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## మారుపేర్ల డిపెండెంట్ల పోరాటానికి మద్దతు



ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) సింగరేణిలో ఉద్యోగం చేసి అన్ఫిట్, మరణించిన మారుపేర్ల కార్మికుల డిపెండెంట్లు చేస్తున్న పోరాటానికి టీబీజీకేఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సంఘం కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు దారావత్ మంగీలాల్ అన్నారు. టౌన్షిప్లోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఎన్నో సమస్యలకు కేసీఆర్ నాయకత్వంతో టీబీజీకేఎస్ పరిష్కారం చూపిందన్నారు. జాతీయ సంఘాలు 1998లో యాజమాన్యానికి తాకట్టు పెట్టిన డిపెండెంట్ ఉద్యోగాలను సైతం తిరిగి సాధించిందన్నారు. అయితే 1980లో కార్మికులకు సరైన అవగాహన లేకపోవడంతో మారుపేర్లతో ఉద్యోగాల్లో చేరారని తెలిపారు. కారుణ్య నియామకాల్లో భాగంగా మెడికల్ అన్ ఫిట్ అయిన ఉద్యోగులపై ఫిర్యాదు, విజిలెన్స్ ఎం క్వైరీల పేరిట వారి కుమారులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు యాజమాన్యం నిరాకరించడం అన్యాయమన్నారు. రాజ్యాంగంలో గెజిట్ ద్వారా పేరు మార్పు చేసుకునే అవకాశం ఉందని, అలియాస్ పేరును కూడా నమోదు చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. యాజమాన్యం మారుపేర్ల ఉద్యోగుల డిపెండెంట్లు చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని అర్థం చేసుకుని, వారికి ఉద్యోగాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాస్ రావు, ఏరియా కార్యదర్శులు వెంకటేశ్వర్లు, అలవేణి సంపత్, సెంట్రల్ కమిటీ నాయకులు, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కొత్త గనులను విస్మరించిన కేంద్రం



శ్రీరాంపూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో సింగరేణిలో కొత్తగనుల ఏర్పాటును పూర్తిగా విస్మరించిందని ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు ఆరోపించారు. మంగళవారం ఆయన ఆర్కే 5 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో బొగ్గు పరిశ్రమకు ఊతమిచ్చే ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. సింగరేణి కార్మికులకు పెర్క్స్ ఆదాయపన్ను రద్దు కోసం తమ యూనియన్ సెక్రటరీ జనరల్ బీ జనప్రసాద్ కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పెద్దలతో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని తెలిపారు. గనుల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించాలని, క్యాంటీన్లో మెనూను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గనిలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై గణతంత్ర వేడుకల్లో బహుమతి పొందిన ఎస్ఓఎల్ ఆపరేటర్ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు కలవేన శ్యామ్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు గరిగే స్వామి, పేరం రమేశ్, కేంద్ర కార్యదర్శి పిన్నింటి మల్లారెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, చంద్రమోహన్, రాంగిశెట్టి శ్రీనివాస్ సంబయ్య, భీమ్ రవి పాల్గొన్నారు.

## నర్సరీ నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు



కాగజ్‌నగర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు అన్నారు. మండలంలోని అందవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని మంగళవారం పరిశీలించారు. డిమాండ్ ప్రకారంగా ప్రజలకు అవసరమైన మొక్కలు పెంచాలని ఆదేశించారు. నర్సరీ నిర్వహణ రిజిస్టర్లు పరిశీలించారు. ఏపీవో 'బుచ్చన్న, రమాదేవి, ఎఫ్ఏ సుంకరి సుధాకర్ పాల్గొన్నారు.

**పిల్లల్లో పోషణ లోపం నివారించాలి..**

పిల్లల్లో పోషణ లోపం నివారించేందుకు కృషి చేయాలని డీఆర్డీవో దత్తారావు అన్నారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, వీవో సభ్యులకు శిక్షణ ఇచ్చారు. రెండేళ్ల చిన్నారుల్లో ఏర్పడే పోషకాహార లోపాలను గుర్తించాలని సూచించారు. క్రమంతప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అదనపు డీఆర్డీవో రామకృష్ణ, ఏపీఎంలు చంద్రశేఖర్, మోహన్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి కాదు.. ఇష్టపడి చదవండి

చెన్నూరు, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) విద్యార్థులు ఎంత కష్టమొచ్చినా ఎదుర్కొని ఇష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తు నిర్మించుకోవాలని డీసీపీ భాస్కర్ అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ వారి ఆధ్వర్యంలో" ఒత్తిడి వద్దు ప్రాణం ముద్దు" అనే అంశంపై పదవ తరగతి మరియు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి, మానసిక రుగ్మతలకులోను కాకుండా ఇష్టపడి చదువుకొని తల్లిదండ్రులు, గురువుల పేర్లను సమాజంలో గుర్తింపు తెచ్చే దిశగా విద్యార్థులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రవీందర్ ఎంఈఓ రాధాకృష్ణమూర్తి చెన్నూర్, కోటపల్లి ఎస్సైలు, సిబ్బంది, వివిధ పాఠశాలలకు చెందిన హెచ్ఎంలు పాల్గొన్నారు

## విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం) విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం నుంచి మంగళవారం గిరిజన పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. మొగడ్ గడ్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని గురుడుపేట గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీ శారద గైర్హాజరుపై హెచ్ఎం అశోకు వివరణ కోరారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరయ్యారని తెలపడంతో విధుల నుంచి తొలగించారు.




## జిఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్

# ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

### వివిధ శాఖ అధికారులకు సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీని ప్రభుత్వం కార్పొరేషన్‌గా మార్చినందున కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు జి.ఐ.ఎస్. ఆధారిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ శాఖ-హైదరాబాద్ అదనపు సంచాలకులు రమేశ్ బాబు, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ శివాజీలతో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్గా నవీకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో డ్రోన్ సర్వే ద్వారా సంబంధిత వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. సంబంధిత శాఖల ద్వారా కార్పొరేషన్ రూపకల్పనతో పాటు నివాస ప్రాంతాలు, పారిశ్రామికంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని, ఆయా ప్రాంతాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, బ్రాడ్డ్ నెట్వర్క్ ట్రాఫిక్ ప్లానింగ్, మెడికల్, నీటి వనరులు, పరిశ్రమల స్థాపన ఇతరత్రా అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల నుండి సేకరించడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, బేస్మ్యాప్ రూపొందించి సంబంధిత శాఖల ద్వారా వివరాలను సేకరించి పరిశీలించడం జరుగుతుందని, స్టడీ మ్యాప్స్ తయారు చేసి సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించడం జరుగుతుందని తెలిపారు. ఆమోదిత ముసాయిదా ప్లాన్ను ప్రచురించి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరించడం జరుగుతుందని, అనంతరం తుది ప్రణాళికను నిర్ధారించి అమలు చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాస్టర్ ప్లాన్ సంబంధించి వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాఖల వారిగా అందించవలసిన సమాచారం, విధులు, బాధ్యతలు, వివిధ అంశాలను వివరించడం జరిగింది.



## రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలి



**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 4నుంచి 7 వరకు ఆదిలాబాద్లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరిగే 71వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు విజేతగా నిలిచి, జిల్లాకు పేరు తీసుకు రావాలని మంచిర్యాల సీఐ ప్రమోదరావు అన్నారు. మంగళవారం సీనియర్స్ పురుషుల కబడ్డీ జిల్లా జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. జిల్లా జట్టు సభ్యుల్లో జాన్సన్ (జైపూర్), దీపక్, మధుకర్ (వెంకట్రావుపేట), సంగ్రామ్ (బెల్లంపల్లి), విజయ్ (బూరుగుపల్లి), సంజయ్ (చెన్నూరు), విజ య్, మధుకర్ (లక్షెట్టిపేట), సాయిప్రకాశ్, రాజ్ కుమార్, అక్రం (శ్రీరాంపూర్, సాయికృష్ణ(మంచిర్యాల) ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ప్రవీణ్, కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవీందర్, కార్యవర్గ సభ్యుడు కే.కార్తిక్, కార్యదర్శి రాంచందర్ పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో రైలు కిందపడి గుర్తు తెలియని యువకుడు (25) ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఎడమ చేతిపై లవ్ గుర్తు కలిగి దానిపై మామా అని ఇంగ్లిష్లో టాటూ ఉంది. ఎత్తు 5.5, నల్లని రంగు టీ షర్ట్, ఆష్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని ఆస్పత్రిలోని మార్చురిలో భద్రపరిచారు.

## ఆశ్రమ పాఠశాలల తనిఖీ



**ఖానాపూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలను మంగళవారం ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలురు, బాలికల ఆశ్రమ పాఠశాలలను వేర్వేరుగా తనిఖీ చేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యసన సామర్థ్యాలతో పాటు పదో తరగతి విద్యార్థుల వందరోజుల ప్రణాళిక అమలు తీరు తెలుసుకున్నారు. పీవో ప్రత్యేకంగా రూపొందించిన యంగ్ ఓరియేటెడ్ క్లబ్ కార్యక్రమంతో పాటు స్కిట్స్ రోల్ ప్లే యాక్టివిటీస్ గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చదువులో విద్యార్థులు ప్రతిభ కనబర్చడంతో ఉపాధ్యాయులను అభినందించారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించి స్కిట్స్ను పరిశీలించారు. పాఠశాలల పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. విధిగా మెనూ పాటించాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో హెచ్ఎంలు ఎంఏ గఫార్, కాంతారావు, వార్డెన్లు బలిరాం, గోవింద్ తదితరులున్నారు.

## కార్మికుల బకాయిలు చెల్లించాలి



**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
శాలీవాహన పవర్ప్లాంటు కార్మి కుల పెండింగ్ బకాయిలు రెండు వారాల వ్యవధి లో కచ్చితంగా చెల్లించాలని వరంగల్ జాయింట్ లేబర్ కమిషనర్ రాజేంద్రప్రసాద్ ప్లాంటు యాజమాన్యాన్ని ఆదేశించారు. మంగళవారం వరంగల్ లోని జాయింట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో శాలీవాహన ప్లాంటు యాజమాన్యం, కార్మికుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాంటు మూసి వేసి 26 నెలలు గడుస్తున్నా కార్మికులకు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన వేతనాలు, బకాయిలు పెండింగ్లో ఉంచడం సరికాదని అన్నారు. . దీంతో యాజమాన్యం రెండు వారాల గడువు కావాలని కోరగా ఈ నెల 24వరకు గడువు ఇచ్చారని కార్మికులు తెలిపారు. బకాయిల చెల్లించని పక్షంలో కంపెనీ భూముల్లో గుడిసెలు వేసుకుంటామని యాజమాన్యానికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంటు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం. రాజు, అధ్యక్షుడు కుంటాల శంకర్, ప్రధాన కార్యదర్శి నిమ్మరాజుల సత్యం, ఉపాధ్యక్షుడు ఆనందరావు, కోశాధికారి పెంట సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతోంది

### ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుంటంతో ఆ పార్టీ నేతలు కొత్త నాటకాలకు తెరలేపారని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆరోపించారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు పట్టిన గతే త్వరలో కాంగ్రెస్‌కూ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు మొదట తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారంటీల గురించి మాట్లాడాలని సూచించారు. కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపించారని విమర్శించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసి దేశ ప్రజలంతా సంతోషపడుతున్నారని, గత 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి బడ్జెట్ రాలేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు కేంద్ర బడ్జెట్‌పై కనీస అవగాహన లేదని, ఏ విధంగా ప్రవేశ పెడుతారో కూడా తెలియక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పుడు జిల్లాలకు, మండలాల వారీగా ఎందుకు ప్రవేశపెట్టరని నిలదీశారు. కేంద్ర బడ్జెట్ జాతీయ స్థాయి అంశాలను పరిగణలోకి తీసుకొని సభలో ప్రవేశ పెడుతుందనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. మంగళవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసే అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్‌పై తీర్మానం పెడితే పూర్తిగా వివరిస్తామని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు వదిలిపెట్టే ప్రసక్తిలేదన్నారు. క్యాబినెట్ సమావేశం అసెంబ్లీ ఉన్నారోజే ఎందుకు నిర్వహించారని మండి మడ్డారు. ప్రాధాన్యత గల అంశాలపై సుదీర్ఘ చర్చ జరగాలన్నారు. కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులు అసెంబ్లీలో సమస్యలు చర్చించేందుకు వచ్చామని తెలిపారు. అదిలాబాద్ నుంచి ఉదయం నాలుగు గంటలకు లేచి బయలు దేరి వస్తే అసెంబ్లీ వాయిదా వేశారని మండి పడ్డారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సమస్యలు పరిష్కారం చేసేవిధంగా కనిపించడంలేదని అన్నారు.

## దుబ్బగూడెం శివారులో పులి సంచారం

**కాసిపేట, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**
మండలంలోని దుబ్బగూడెం గ్రామ శివారు పంట పొలాల్లో మంగళవారం పెద్దపులి సంచారం కలకలం రేపింది. ఎఫ్డీవో సర్వేశ్వర్ సంఘటన స్థలాన్ని సందర్శించి పాదముద్రలు పరిశీలించారు. ఈ ప్రాంతంలో గత మూడు రోజులుగా పులి సంచారం ఉండడంతో అటవీశాఖ అధికారులు ఉదయం నుంచే పాదముద్రల సేకరణలో నిమగ్నం అవుతున్నారు. పెద్దనపల్లి శివారు పెద్దమ్మ గుడి ప్రాంతంలో గుట్ట దిగి నూతన బ్రిడ్జి కింద నుంచి దుబ్బగూడెం వైపు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అధికారులు బ్రిడ్జి కింద పరిశీలించగా పాదముద్రలు కనిపించాయి. పెద్దనపల్లి శివారులో కుంట నుంచి వెళ్తున్న పులిని సిబ్బంది గమనించారు. పులికి ప్రమాదం వాటిల్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎఫ్డీవో సర్వేశ్వర్, బెల్లంపల్లి రేంజ్ అధికారి పూర్ణచందర్ సిబ్బందికి సూచించారు.






# బడికి.. క్రీడా నిధి

**■ ఎట్టకేలకు నిధులు మంజూరు ■ ప్రభుత్వ పాఠశాలలకు విడుదల ■ స్పోర్ట్స్ గ్రాంట్, పదో తరగతి ■ విద్యార్థులకు స్నాక్స్ గ్రాంట్ కూడా ■ తప్పనున్న బడి నిర్వహణ తిప్పలు ■ నిర్మల్ జిల్లాకు రూ.3.32 కోట్లు..**

**నిర్మల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ, పంచాయతీరాజ్, కేజీబీవీ తదితర రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న విద్యాసంస్థల నిర్వహణకు విద్యాశాఖ ఎట్టకేలకు నిధులను మంజూరు చేసింది. ఏటా విడుదలచేసే ఈ కేటాయింపులు ఈసారీ విద్యా సంవత్సరం ముగింపు దశకు విడుదల కావడం గమనార్హం. పాఠశాలల నిర్వహణకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్న సమయంలో ఈ నిధులను విడుదల చేయడంతో నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలలు రోజువారీ ఖర్చుల నిమిత్తం డబ్బులు అవసరం ఉంటుండగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాటిని భరిస్తూ వస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, పంచాయతీరాజ్, ఆదర్శ పాఠశాలతోపాటు కేజీబీవీలు, గిరిజన సంక్షేమ తదితర పాఠశాలలకు కాంపోజిట్ స్కూల్ గ్రాంట్స్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులు విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలోనే గతేడాది జూలై, ఆగస్టు నెలల్లో 50 శాతం నిధులు విడుదల చేయగా, తాజాగా 50 శాతం నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..

**విద్యార్థుల సంఖ్య ఆధారంగా..**

30 మంది విద్యార్థులు ఉన్న బడులకు రూ.10 వేలు, 31 నుంచి 100 మంది విద్యార్థులుఉన్న పాఠశాలలకు రూ.25 వేలు, 101 నుంచి 250 మంది విద్యార్థులు ఉంటే రూ.50 వేలు, 251 నుంచి 1000 మంది విద్యార్థులు గల బడులకు రూ.75 వేల చొప్పున మంజూరు చేశారు. ఇక స్పోర్ట్స్ గ్రాంట్ కింద కూడా నిధులు మంజూరు అయ్యాయి.

**క్రీడా నిధులు కూడా...**

జిల్లాలోని ఆయా పాఠశాలలకు వివిధ సంవత్సరంలో స్పోర్ట్స్ గ్రాంట్ నిధులు మిగతా 50 శాతం తాజాగా ఆయా పాఠశాల అకౌంట్లో జమ చేశా రు. ప్రాథమిక పాఠశాల కోసం రూ.5 వేలు, ప్రాథమికోన్నత పాఠశాల కోసం రూ.10 వేలు, ఉన్నత పాఠశాలలకు అయితే రూ.25 వేల చొప్పున చెల్లించారు. విద్యార్థులకు ఆటలు, క్రీడా పరికరాలకు కొనుగోళ్ల కోసం వీటిని ఖర్చు చేయాల్సి ఉంటుంది.

**టెన్త్ విద్యార్థులకు స్నాక్స్...**

పదో తరగతి వార్షిక పరీక్షలకు సమాయాత్తమవుతున్న ఆయా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాయంత్రం వేళ అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిర్ణయించింది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి మార్చి 20 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ఒక్కో విద్యార్థికి ప్రతీరోజు రూ.15 ఖర్చు చేయాలని నిర్దేశించింది. ఈ డబ్బులు కూడా స్కూల్ గ్రాంట్ నిధులతోపాటు విడుదల చేసింది. జిల్లాలో స్నాక్స్ గ్రాంట్ కింద 107 పాఠశాల విద్యార్థుల కోసం రూ.18,38,250 ఆయా పాఠశాలలకు విడుదల చేసింది.

## ప్రాక్టికల్ పరీక్షలకు 140మంది గైర్హాజర్

**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియెట్ ప్రాక్టికల్ పరీక్షలకు మంగళవారం 140 మంది గైర్హాజరయ్యారు. ఉదయం నిర్వహించిన పరీక్షలకు 1350 మందికి 1253 మంది విద్యార్థులు హాజరు కాగా 97 మంది గైర్హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 790 మందికి 765 మంది హాజరయ్యారు. 25 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ విద్యార్థులు 560 మందికి 488 మంది హాజరు కాగా 72 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షల కు 1037 మంది విద్యార్థులకు 994 మంది హాజరు కాగా 43 మంది రాలేదు. ఇందులో 440 మంది జనరల్ విద్యార్థులకు 428 మంది హాజరు కాగా 12 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ విద్యార్థులు 597 మందికి 566 మంది హాజరు కాగా 31 మంది గైర్హాజరయ్యారు. పలు పరీక్ష కేంద్రాలను డీఐఈవో పరిశీలించారు.

## తిరుపతికి వెళ్లి.. తిరిగి రాని లోకాలకు

**నేరడిగొండ, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రేంగన్వాడి గ్రామానికి చెందిన సిడాం చిత్రు (57) దైవ దర్శనానికి తిరుపతికి వెళ్లి ప్రమాదవశాత్తు రైలు పట్టాలపై పడి మృతి చెందాడు. వివరాలు.. సిడాం చిత్రు, విఠల్ రైలులో ఇటీవల దైవదర్శనానికి తిరుపతికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు రైలు పట్టాలపై పడి చిత్రు మృతిచెందాడు. విఠల్ ఒక్కడే స్వగ్రామానికి చేరుకున్నాడు. చిత్రు విషయమై ఆయన కుటుంబీకులు విఠల్‌ను ప్రశ్నించగా తప్పిపోయినట్లు సమాధానం ఇచ్చాడు. దీంతో వారు హైదరాబాద్లో పోలీసులను ఆశ్రయించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద పట్టాలపై పడి మృతిచెందగా, మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రిలో ఉంచినట్లు వారు తెలిపారు. అనంతరం కుటుంబీకులకు మృతదేహాన్ని అప్పగించారు. మృతు డికి భార్య ద్రుపది, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నా రు. దైవ దర్శనానికి వెళ్లిన మృతదేహంగా రావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మంగళవారం రాత్రి గ్రామంలో చిత్రు అంత్యక్రియలు నిర్వహించారు.

## వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

**వివరాలు వెల్లడించిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల**

**ముథోల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని పలు ఆలయాల్లో వరుస చోరీలకు పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్స్టేషన్లో ఆమె ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్కు చెందిన విజయ్ సింధే మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బలరాంపూర్లో ఉంటున్నాడు. అతడు జల్సాలకు అలవాటు పడి భైంసాలోని నర్సింహాలయం, పులేనగర్ హనుమాన్ ఆలయం, కై లాస్ జిన్నింగ్లోని బాలాజీ ఆలయం, సంతోషీమాత ఆలయంతోపాటు ఓ వైన్స్లో చోరీకి పాల్పడ్డాడు. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడి నుంచి 3.150 కిలోల వెండి, మూడు మాసాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సీఐ గోపీనాథ్, ఎస్సై శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీసీలు ప్రమోద్, హరిబాబు, అంబదాస్, సుభాష్, శివరాజ్, శరత్ చంద్ర, డబ్ల్యూపీసీలు అనిత, సంగీత, హోంగార్డ్ గంగారావు అభినందించారు.



## వేలాల జాతర ఏర్పాట్లపై సమీక్ష



**జైపూర్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 26న మహా శివరాత్రి సందర్భంగా వేలాల గ్రామంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న వేలాల మల్లన్న స్వామీ జాతర ఏర్పాట్లపై మంగళవారం జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్లో సింగరేణి అధికారులతో సమావేశం నిర్వహించారు. అడ్మిన్ భవన కార్యాలయంలో ఏర్పాటు చేసి న సమావేశంలో ఎస్టీపీపీ ఈడీ శ్రీనివాసులు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. జాతరకు వేలాది సంఖ్యల్లో భక్తులు తరలి రానున్న నేపథ్యంలో తాగునీరు, లైటింగ్, సోలార్ లైటింగ్, జేసీబీలు, డోజర్లు సింగరేణి సంస్థ సమకూర్చాలని కోరారు. జాతర ఏర్పాట్లకు సహకరిస్తామని ఎస్టీపీపీ ఈడీ శ్రీనివాసులు తెలిపారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెలవులు మంజూరు చేయాలని వినతి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సెలవులు మంజూరు చేయాలని మంగళవారం జిల్లా కేంద్రంలో డీఈవో గమానియల్ కు టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సదాశివ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో ఉపాధ్యాయులు సెలవు రోజుల్లో కూడా పనిచేశారని తెలిపారు. సర్వే సకాలంలో పూర్తి చేసిన టీచర్లకు సెలువులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం డీఈవోను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సత్యనారాయణ, శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గం

**ప్రధాన కార్యదర్శిగా జేఆర్ చౌహాన్**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. తొలుత సభ్యులను ఎన్నుకుని అనంతరం వారి నుంచి ప్రధాన కార్యదర్శితో పాటు ఇతర హోదాలకు కార్యదర్శులను ఎన్నుకున్నారు. శాశ్వత కార్యనిర్వాహక సభ్యులుగా కలెక్టర్, జిల్లా జడ్జి, ఎస్పీ, ఆర్డీవో వ్యవహరిస్తున్నారు. మరో ఎనిమిది మంది కార్యనిర్వాహక సభ్యులను పోలింగ్ ద్వారా ఎన్నుకున్నారు. దీని కోసం ఇదివరకే నోటిఫికేషన్ ఇవ్వగా, మంగళవారం ఆఫీసర్స్ క్లబ్లో ఎన్నికలు నిర్వహించారు. 13 మంది బరిలో నిలవడంతో ఓటింగ్ తప్పనిసరిగా మారింది. జిల్లా సహకార అధికారి మోహన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. 350 మంది సభ్యులు ఓటింగ్లో పాల్గొన్నారు. అత్యధిక ఓట్లు వచ్చిన ఎనిమిది మందిని మొదట కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అందులో నరేష్ కుమార్ జోషి, ఎల్టి ఓంప్రకాన్రెడ్డి, లోక ప్రమోద్ రెడ్డి, నరేందర్ బండారి, జేఆర్ చౌహాన్, టి.శివప్రసాద్, యు. అనిత, ఎ.ధనుం జయ్ ఉన్నారు. వీరి నుంచి ప్రధాన కార్యదర్శి, ఇతర పోస్టుల ఎంపిక కోసం సభ్యులు సమావేశం అయ్యారు. నూతన కార్యవర్గాన్ని ట్రెయినీ కలెక్టర్ సన్మానించారు.



## ఒకరి మృతికి కారకుడైన కారు డ్రైవర్‌కు జైలు శిక్ష

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

ఒకరి మృతికి కారకుడైన కారు డ్రైవర్కు ఆరునెలల జైలు శిక్ష, రూ.2,500 జరిమానా విధి స్తూ అడిషనల్ జేఎఫ్సీఎం జక్కుల అనంతలక్ష్మి తీర్పునిచ్చారు. రెబ్బెన సీఐ బుద్దె స్వామి, ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫాబాద్ పట్టణంలోని బ్రాహ్మణవాడకు చెందిన జంజిరాల తిరుపతి (42), అతడి భార్య, పిల్లలతో కలిసి 2020, డిసెంబర్ 20న కాగజ్ నగర్ లోని ఈస్‌ంకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తున్నారు. రెబ్బెన మండలం వంకులం స మీ పంలో ఎదురుగా కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ వైపు నుంచి వస్తున్న కారును డ్రైవర్ అతివే గం, అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా తి రుపతి నడుపుకొంటూ వస్తున్న బైక్ను ఢీకొ ట్టాడు. ఈ ప్రమాదంలో తిరుపతి, అతడి భార్య, పిల్లలకు తీవ్రగాయాలయ్యాయి. తిరుపతిని మెరుగైన వైద్యం కోసం ముందుగా మంచిర్యాలకు తరలించగా చికిత్స అందించారు. పరిస్థితి విష మించగా మరుసటి రోజు కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే తిరు పతి మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి కమల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై రమేశ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం ప్రస్తుత సీఐ, ఎస్సై, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎలిశా, లైజన్ అధికారి రాంసింగ్, కోర్టు కానిస్టేబుల్ ఉమేశ్ సాక్షులను హాజరుపర్చారు. జడ్జి వారిని విచారించి నేరం రుజువు కావడంతో కారు డ్రైవర్ ఎండీ జాకీర్ హుస్సేను పైవిధంగా శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

# ప్రళయ కాల రుద్రుడిగా ప్రభాస్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కీలక పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు కుటుంబం నుంచి వస్తున్న ఈ మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ని ప్రకటించింది. ఈ మూవీ నుంచి ప్రభాస్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో రుద్రుడిగా ప్రభాస్ నటించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ విడుదల చేసింది. ప్రళయ కాల రుద్రుడు.. త్రికాల మార్గదర్శకుడు, శివాజ్ఞ పరిపాలకుడు అంటూ ప్రభాస్ పోస్టర్‌ని పంచుకుంది. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ అందుకుంది.



## గ్లామర్ డోస్ పెంచేసిన బ్యూటీ

ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ బోల్డ్ సిరీస్‌కు కెరాఫ్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. సెన్సార్‌కు మించిన బోల్డ్ మూవీస్ ఇందులో స్ట్రీమింగ్‌కు వస్తాయి. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు అమెజాన్ ఒరిజినల్స్ చేసిన స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లోకి అడుగు పెట్టింది. బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ రాధికా అప్టేతో కీర్తి సురేష్ తొలిసారిగా నటించిన వెబ్ సిరీస్ అక్క. ఈ సస్పెన్ థ్రిల్లర్ సిరీస్‌ను యష్‌రాజ్ ఫిలమ్స్, నెట్‌ఫ్లిక్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే ఈ సిరీస్ షూటింగ్ పూర్తి చేసుకోగా.. దీనిపై అధికారిక ప్రకటన ఇస్తూ టీజర్ రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇక టీజర్ విషయానికి వస్తే.. అక్క అనే టైటిల్ రోల్‌లో కీర్తి నటిస్తున్నట్లు తెలుస్తుండగా.. సీరియస్ లుక్‌లో దర్శనమిచ్చి అక్కడ ఉన్న వారికి చెమటలు పట్టించింది. 'మాతృస్వామ్యం బలంగా నిలుస్తుంది. ఒక తిరుగు బాటుదారుడు వారి పతనానికి పన్నాగం పన్నాడు. పేర్నూరుకు చెందిన ఒక అమ్మాయి అక్కలపై ప్రతీకారం తీర్చుకుంటుంది. అక్కా త్వరలో వస్తుంది, నెట్‌ఫ్లిక్స్‌లో మాత్రమే' అంటూ టీజర్‌ను రిలీజ్ చేశారు.. కానీ డేట్ మాత్రం రివీల్ చేయలేదు. ఇక ఈ టీజర్ లాంచ్ ఈవెంట్‌లో తెల్ల చీర, స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లో కీర్తి సురేష్ బోల్డ్ షో చేసింది.

## మొదట్లో ఒప్పుకోలేదు

### నేను సినిమాల్లోకి రావటానికి కారణం ఆమె : నిధి అగర్వాల్



అందాల భామ నిధి అగర్వాల్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన ఈ చిన్నది ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ ఆ అందుకుంటుంది. యంగ్ హీరోలతో మొదలు పెట్టి ఇప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసే రేంజ్ కు ఎదిగింది ఈ వయ్యారి భామ. నాగ చైతన్య నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తొలి సినిమా ఫ్లాప్ అయినా కూడా ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ఆతర్వాత అక్కినేని హీరో అఖిల్ సరసన సినిమా చేసింది. అఖిల్ నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేదు. వరుస ఫ్లాప్స్ పలకరిస్తున్న సమయంలోనే పూరి సినిమాలో ఛాన్స్ అందుకుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఈ సినిమా లో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ వయ్యారి. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్వించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత క్రేజీ ఆఫర్స్ అందుకుంది. ఇక ఇప్పుడు ప్రభాస్ రాజా సాబ్, పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఈ రెండు సినిమాల షూటింగ్స్ శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రెండు సినిమాల షూటింగ్స్ లో బిజీగా గడుపుతున్న ఈ అమ్మడు తాజాగా చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ బీగా మారాయి. నిధి అగర్వాల్ అంత ఈజీగా హీరోయిన్ అవ్వలేదు. ఎన్నో కష్టాలు భరించింది ఈ అమ్మడు. మొదటి సినిమా సమయంలో దాదాపు రెండేళ్లు సినిమా ఆఫీసుల చుట్టూ తిరిగిందట. తన కష్టాల గురించి ఓ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె చూసి తాను కూడా సినిమాల్లోకి రావాలనుకున్నా.. ఆమెను ఇన్స్పిరేషన్‌గాతీసుకున్నా.. మొదట్లో ఇంట్లో ఒప్పుకోలేదు. ఆతర్వాత నన్ను ఎంకరేజ్ చేశారు. మైఖేల్ మున్నా సినిమా ఆడిషన్‌కి వెళ్తే దాదాపు 300 మందిలో అదృష్టం బాగుండి నేను సెలక్ట్ అయ్యాను. ఆ సినిమా చూసి నాకు నాగ చైతన్య 'సవ్యసాచి'లో చాన్స్ వచ్చింది అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.

## ఇప్పుడు బయట త్వరలో లోపట

ఆసక్తికరంగా మోనాలిసా పోస్టు మహా కుంభ మేళాలో వైరల్ అయిన పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి మోనాలిసా భోస్లే బాలీవుడ్ ఛాన్స్ దక్కించుకున్న విషయం తెలిసిందే. హిందీ సినిమా 'ది డైరీ ఆఫ్ మణిపూర్'తో తెరంగేట్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమాలో నటించేందుకు మోనాలిసా నుంచి రచయిత, దర్శకుడు సనోజ్ మిశ్రా సంతకం కూడా తీసుకున్నారు. చిత్రీకరణ సైతం ఈ నెలలోనే ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలో తన సినీ ప్రయాణంపై మోనాలిసా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. థియేటర్ బయట అల్లు అర్జున్ పుష్ప-2 పోస్టర్ పక్కన నిలబడిన ఫొటోను మోనాలిసా ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఇప్పుడు పోస్టర్ బయట నిలబడ్డానని, త్వరలోనే పోస్టర్‌లో కనిపిస్తానంటూ తెలిపింది. 'ఈ రోజు పోస్టర్ బయట. రేపు పోస్టర్ లోపల. కాలచక్రం అంటే ఇదే. త్వరలోనే ముంబైలో కలుద్దాం. అల్లు అర్జున్ పుష్ప-2' అంటూ ఫొటోకు క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు ఆమెకు ఆల్‌ది బెస్ట్ చెబుతూ కామెంట్స్ చేస్తున్నారు.



## రూ. 300 కోట్ల క్లబ్‌లో..

### "సంక్రాంతికి వస్తున్నాం"



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. అంతేగాకుండా తెలుగులో ఈ రికార్డు సాధించిన తొలి చిత్రంగా రికార్డు నమోదు చేసింది. మరోవైపు టాలీవుడ్ నుంచి సీనియర్ నటులలో రూ.300 కోట్ల క్లబ్‌లో ఎంటర్ అయిన నటుడిగా వెంకీ మామ రికార్డు సృష్టించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అంతర్జాతీయ స్థాయిలో టాప్ కంపెనీ సీఈఓ సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్) భారత్ పర్యటనకు వస్తారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రానికి పెట్టుబడుల కోసం ఆయనను ముఖ్యమంత్రి (నరేశ్) తెలంగాణకు ఆహ్వానిస్తారు. పార్టీ ప్రెసిడెంట్ (వీటీవీ గణేశ్) స్పెషల్ పార్టీ అని సత్య ఆకెళ్లను తన ఫాంహౌస్‌ను తీసుకెళ్లడంతో కొందరు దుండగులు సత్య ఆకెళ్లను కిడ్నాప్ చేసి.. జైల్లో ఉన్న తమ అన్న పప్పా పాండేను విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. ఇక సత్య కిడ్నాప్ అంశం బయటకు వస్తే రాష్ట్ర పరువు పోతుందని భావించిన సీఎం మాజీ పోలీసాఫీసర్ ఐడీ రాజు (వెంకటేశ్)ని తేవాలనుకుంటాడు. అయితే నిజాయితీ గల ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన వైడీ రాజు రాజమండ్రిలో తన భార్య (ఐశ్వర్యరాజేశ్) పిల్లలతో హాయిగా గడుపుతుంటాడు. దీంతో రాజును తీసుకొచ్చేందుకు సత్యకు సెక్యూరిటీ ఇచ్చిన అతని మాజీ ప్రేయసి (మీనాక్షి చౌదరి) వెళ్తుంది. ఇంతకీ రెస్క్యూ ఆపరేషన్ చేసేందుకు వైడీ రాజు ఒప్పుకున్నాడా..? మీనాక్షి, రాజు విడిపోయేందుకు కారణాలేంటి.. ప్రేయసి వచ్చాక రాజు భార్య ఎలా మారింది.. సత్య ఆకెళ్లను కిడ్నాప్ నుంచి రాజు కాపాడాడా..? అన్నదే కథ.

# వెలుగులోకి.. పురాతన ఆనవాళ్లు..!



**- ముథోల్‌లో బయటపడ్డ రాష్ట్రకూట శైలి గణపతి, కాలభైరవ విగ్రహాలు**
**- తొమ్మిదవ శతాబ్దం నాటివిగా నిపుణుల అంచన**

**ముథోల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ముథోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణకు దగ్గరలో ఉన్న పొలం భూమి మట్టిలో కూరుకు పోయిన ఒక రాతి గుండు మీద రాష్ట్రకూట శైలిలో ఉన్న ద్విభుజ గణపతి విగ్రహం, దానికి ఒక పక్కన కాలభైరవుడు, మరో పక్క సర్పం విగ్రహాలు బయటపడ్డాయి. స్పష్టంగా చెక్కబడని ఈ విగ్రహాలు రేఖా మాత్రంగా కనిపిస్తున్నవి. తొమ్మిదవ శతాబ్దం నాటిది గా భావిస్తున్న ఈ విగ్రహంలో గణపతి సుఖాసన స్థితిలో ఉంది. రెండు భుజాలు గల్గిన ఈ విగ్రహం ఎడమ చేతిలో ఫల పాత్ర ఉండగా కుడి చేయి ఆశీస్సులు ఇస్తున్నట్టుగా ఉన్నది. కాలభైరవుడు త్రిభంగంలో ఉండి చేతిలో ఢమరుకం, త్రిశూలం కలిగి సర్పాలతో చుట్టబడి ఉంది. ఈ విగ్రహాల సమూహం ఉన్న రాతి గుండును రువ్వి గ్రామానికి చెందిన శాసన పరిశోధకులు ఉపాధ్యాయులు డా.మంత్రి శ్రీనివాస్ కనుగొన్నారు. ఈ పరిశోధనలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రామకృష్ణ, వినయ్, సాయికుమార్, సాయి చరణ్, గణేష్‌లు సహకరించారు. మట్టిలో కూరుకు పోయిన ఈ విగ్రహాన్ని వెలికితీయడానికి విద్యార్థులు సహకరించారు. కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ మాట్లాడుతూ ఇలా గణపతి, కాలభైరవ శిల్పాలు ఒకే గుండు మీద ఉండడం అరుదైన విషయమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్థులు అక్కడి అపురూప చరిత్రను పునర్నిర్మించుకోవాలని, చారిత్రక శిల్ప సంపదను రక్షించుకోవాలని ఆయన సూచించారు.

## కవ్వాల అభయారణ్యం పరిధిలోని

# వాహనాల రాకపోకలకు గ్రీన్ సిగ్నల్



**వాహనాలను అడ్డుకోవద్దని పిసిసిఎఫ్‌కు మంత్రి కొండా సురేఖ ఆదేశం**

**జన్నారం, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

కవ్వాల అభయారణ్యం పరిధిలోని అటవీ శాఖ చెక్ పోస్టుల వద్ద రాత్రి తొమ్మిది గంటల నుంచి తెల్లవారు ఆరు గంటల వరకు వాహనాల రాకపోకలను అడ్డుకొంటున్న అటవీ అధికారుల చర్యలకు రాష్ట్ర అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ అడ్డుకట్ట వేశారు. రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలను అడ్డుకోవద్దని సంబంధిత జిల్లాల అటవీ అధికారుకారులకు సూచనలు జారిచేయాలని రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కంజర్వేటర్ ను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ మంత్రి కొండా సురేఖను కలిసి రాత్రి వేళల్లో అటవీ చెక్ పోస్టుల వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి ఎఫ్డిపీటీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే ప్రాతినిద్యం పై స్పందించిన మంత్రి ప్రజలకు ఆసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు అనుమతించాలని పిసిసిఎఫ్ కు ఆదేశించారు.

## ప్రధాన మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఏలేటి కుటుంబ సభ్యులు



**నిర్మల్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులు మంగళవారం ఢిల్లీలోని క్యాంపు కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై కాసేపు ఇద్దరు చర్చించుకున్నారు. ప్రధానమంత్రిని కలిసిన వారిలో మహేశ్వర్ రెడ్డి భార్య కవితా రెడ్డి, కుమారుడు, కుమార్తె, అల్లుడు కలిశారు.

# రెండో రోజు మూడు నామినేషన్లు

**పట్టభద్రులకు 2, ఉపాధ్యాయ స్థానానికి ఒకటి - 12కు చేరిన నామినేషన్ల సంఖ్య**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఎమ్మెల్సీ స్థానానికి ఆశావహుల సంఖ్య పెరుగుతోంది. మంగళవారం పట్టభద్రుల స్థానానికి ఇద్దరు, ఉపాధ్యాయ స్థానానికి ఒకరు నా మినేషన్ పత్రాలను కలెక్టర్ పమేలా సత్పతికి అందించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం తీగలధర్మారం గ్రామానికి చెందిన కరుణాకర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కోహెడ మండలం వెంకటేశ్వరపల్లికి చెందిన రాజు పట్ట భద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేశారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తిరుమల్ రెడ్డి నామినేషన్ వేశారు. 8 మంది గ్రాడ్యుయేట్ స్థానానికి, 4 టీచర్ స్థానానికి నామినేషన్ వేశారు. గ్రాడ్యుయేట్, మొత్తం 12మంది అభ్యర్థులు 16సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

## ఆదిలాబాద్‌లో ఉత్సాహంగా అంతర్

# జిల్లాల కబడ్డీ పోటీలు

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో 71వ అంతర్ జిల్లాల కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. పోటీలను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉష్కం రఘుపతి, ప్రధాన కార్యదర్శి రాష్ట్రపాల్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. క్రీడల్లో గెలుపోటములు సహజమని, రెండింటినీ సమానంగా స్వీకరించాలని సూచించారు. అ నంతరం సింథటిక్ కోర్టులపై ఖమ్మం-హైదరాబాద్, ములుగు-సూర్యపేట జిల్లాల మధ్య పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, పీడీ హరిచరణ్, విఠల్రెడ్డి, వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# హరహర మహాదేవ

**జాతరకు హాజరైన భక్తజనం - రథాన్ని లాగిన భక్తులు**
**ప్రత్యేక పూజలు చేసిన ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**
**బాలేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా రథసప్తమి**



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

పార్వతీ సమేత బాలేశ్వర స్వామి రథసప్తమి నవరాత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పెద్దవాగు తీరంలో నిర్వహించిన జాతర కనుల పండువగా సాగింది. ఉదయం 5 గంటలకు అర్చకులు శ్రీధర్, అజయ్ ఆధ్వర్యంలో అభిషేకం, మంగళహారతి, మహా మంత్రపుష్పం నిర్వహించారు. ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, ఏఎస్పీ చిత్తరంజన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జక్కుల అనంత లక్ష్మి దంపతులు, దేవాదాయ శాఖ ఈవో వేణుగోపాల్ గుప్తా ప్రత్యేక పూజలు చేశారు. సా యంత్రం 4 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఆలయం నుంచి పెద్దవాగు గుండా రథయాత్ర నిర్వహించారు. రాత్రి 9గంటలకు భజన కార్యక్రమం చేపట్టారు. జిల్లా నుంచే కాక మంచిర్యాల, కరీంనగర్, వరంగల్, హైదరాబాద్, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చారు. . సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ఎస్సైలు రాజేశ్వర్, ప్రశాంత్, శ్యాంరా వు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తాటిపల్లి రమేశ్, దిలీప్, ఆమె అనూప్, దండనాయకులు చంద్రకాంత్, రాపర్తి రవీందర్, చిలువేరు వెంకన్న, మనోజ్, జీవన్, వేణుగోపాల్, అశోక్, ఉమేశ్, బాలేష్, గిరీష్, సుగుణాకర్, శివచరణ్, అభయ్ ఆచార్య పాల్గొన్నారు.

# ఓసీ యత్నం విరమించుకోవాలి

**మావోయిస్టు పార్టీ సింగరేణి కోల్బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్**

**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి శాంతిఖని పాత గనిని ఓపెన్ కాస్టా మార్చే ప్రయత్నాలను సింగరేణి సంస్థ విరమించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సింగరేణి కోల్బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ మంగళవారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో స్పష్టం చేశారు. శాంతిఖని గనిని ఓపెన్ కాస్టా మారిస్తే పరిసర గ్రామాలైన ఆకెనపల్లి, పాతబెల్లంపల్లి, సుబ్బారావుపల్లె, లింగాపూర్, శ్రావణపల్లి, బర్వానపల్లె గ్రామాలతో పాటు బెల్లంపల్లి పట్టణం విధ్వంసానికి గురవుతుందని తెలిపారు. వ్యవసాయ వనరులు దెబ్బతింటాయని, జలవనరులు అడుగంటుతాయని, వన్యప్రాణులు అంతరించి పోతాయని పేర్కొన్నారు. ప్రజలు నిర్వాసితులుగా మారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఓసీపీలు ఏర్పాటు చేసిన ప్రాంతాలు ఎక్కడా అభివృద్ధికి నోచుకున్న దాఖలాలు లేవని పేర్కొన్నారు. నిర్వాసితులను అనాధిగా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వాల అండతో మోసగిస్తూనే ఉందని ఆరోపించారు. సింగరేణి మోసపూరిత మాటలు నమ్మకుండా పర్యావరణ పరిరక్షణ, గ్రామ, పట్టణ పరిరక్షణ, వ్యవసాయ భూముల సంరక్షణ కోసం ఓసీపీ విధ్వంసాన్ని వ్యతిరేకించేలా ప్రజలు, ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. శాంతిఖని ఓసీపీని నిలిపివేయడానికి అధికార పార్టీ ఎమ్మెల్యే వినోద్, ఎంపీ వంశీ బాధ్యతగా చొరవ చూపాలని, లేనిపక్షంలో వీరితో పాటు కాంగ్రెస్ మండల, పట్టణ నాయకులకు ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరించారు.

# దేవునిగూడలో మిలటరీ ఇంజనీర్ల పర్యటన

**జన్నారం, ఫిబ్రవరి 4 (ప్రభాత సమాచారం)**

చెన్నారెడ్డి మానవ వనరుల రీసెర్చ్ సెంటర్‌కు చెందిన ఐదుగురు మిలటరీ ఇంజనీర్లు శిక్షణలో భాగంగా దేవునిగూడ గ్రామ పంచాయతీలో మంగళవారం పర్యటించారు. ఐదు రోజులపాటు గ్రామంలో ఉండి గ్రామ స్థితిగతులు పరిశీలిస్తారు. రైతులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య సబ్సెంటర్లను పరిశీలించి వివరాలు తెలుసుకుంటారు. గ్రామాభివృద్ధి, నిధులు, అభివృద్ధి వివరాలు పరిశీలిస్తారు. వ్యవసాయం, సమస్యలు, అభివృద్ధిపై పూర్తి వివరాలు తెలుసుకుంటారు. వివరాల సేకరణ అనంత రం రీసెర్చ్ సెంటర్ అప్పగిస్తామని శిక్షణ మీ లటరీ ఇంజనీర్ శివ్ ఆశిష్ గౌతమ్ తెలిపారు.